www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 27 సెప్టెంబర్ 2023
5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

కోటిపల్లి రేవు నిర్వహణకు 'జాయింట్‌కమిటీ'

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-రామచంద్రపురం

'ప్రజాశక్తి' లో మంగళవారం 'కోటిపల్లి రేవు తెరుచుకోనేనా?' అనే శీర్షిక ప్రచురితమైన వార్తకు జిల్లా, మండల పరిషత్ అధికారులు స్పందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంకోటిపల్లి రేవుకు బహిరంగ వేలం నిర్వహించే వరకు జాయింట్ కమిటీ ఏర్పాటు చేసి రేవు నిర్వహణ కొనసాగించాలని సూచించారు. ఈ మేరకు జిల్లా పరిషత్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయని మండల పరిషత్ అధికారి ఎన్.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కమిటీ సమావేశం కె.గంగవరంలో ఏర్పాటు చేశామన్నారు. కమిటీ అధ్యక్షురాలిగా ఎంపిపి పంపన నాగమణి వ్యవహరిస్తారని, సభ్యులుగా జెడ్‌పిటిసి సభ్యులు వరలక్ష్మి, మరో సభ్యులుగా డిఎల్‌పిఒ వ్యవహరిస్తారన్నారు. కమిటీ ఆధ్వర్యంలో మార్చిలో బహిరంగ వేలం జరిగే వరకు రేవులో ప్రయాణాలు పునరుద్ధరణ చేసి నిర్వహిస్తారన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పై అవగాహన

- వైద్యశిబిరాలపై ట్రయల్ రన్ డెమో ప్రక్రియ నిర్వహణ
- పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక ఈదరపల్లి గ్రామంలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు ఈ నెల 30 నుంచి నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నిర్వహణ తీరుపై ట్రయల్ రన్ డెమో ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన పది కౌంటర్లను నిశితంగా పరిశీలించారు. తొలుత హెల్ప్ డెస్క్, తదుపరి రిజిస్ట్రేషన్ సర్వీస్ సంప్రదింపులు విభాగం, చిన్నపిల్లల వైద్య నిపుణుల విభాగం, ప్రసూతి వైద్య నిపుణుల విభాగం, జనరల్ వైద్యుల సంప్రదింపులు విభాగం, ఆరోగ్య శ్రీ కౌంటరు, క్షయ వ్యాధి నివారణ మరియు వైద్య పరీక్షల డెస్క్, దంత వైద్య డెస్క్, మందుల పంపిణీ డెస్క్ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డెస్క్ నందు వైద్య పరీక్ష పేపర్ వర్క్ ఆన్లైన్ నమోదుకు సంబంధించి సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు కేస్ షీటులో నమోదు చేస్తూ వైద్య సేవలు ఫాలో అప్ కు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పేషెంట్ కు ఏకరూపమైన వైద్య సేవలు అవసరమా గుర్తించి వారికి రిఫర్ చేయబడిన శ్రద్ధ చికిత్సలు వారి సమీపంలోని ఆసుపత్రులలో నిర్వహించుకునే విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా ప్రోత్సహించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి డెస్క్ నందు అక్కడ అందించే వైద్య సేవలు స్పష్టంగా అవగాహన కలిగేలా స్పష్టంగా చార్టుల్లో ప్రదర్శింప జేయాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలపై ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించాలన్నారు. సర్వేలో గుర్తించిన ఆరోగ్య స్థితిగతుల

వైద్య శిబిరం లో వివిధ విభాగాలను పరిశీలిస్తున్న కలెక్టర్

వివరాలు ఏఎన్ఎంలు లాగిన్ లో నమోదు చేస్తూ వైద్యులకు ఆన్లైన్ చేరవేయాలని, తదనుగుణంగా ఈ వైద్య శిబిరాలలో వైద్య చికిత్సలు అందించే వెసులుబాటు కలుగుతుందని జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారిని పద్మశ్రీ రాణి పేర్కొన్నారు. ఈ శిబిరాలలో 14 రకాల ల్యాబ్ పరీక్షలు తో పాటు 105 రకాల ఔషధాలను ఉచితంగా అందిస్తామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పర్యవేక్షణకై జిల్లాకు కేటాయింపబడిన రాష్ట్ర నోడల్ అధికారి ఈశ్వరు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఈ వైద్య శిబిరాలు నిర్వహించుకూను పది డెస్క్ లను స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహించడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ట్రయల్ రన్ లో ఉత్పన్నమైన సమస్యలను పూర్తిగా సరిదిద్దుతూ వైద్య శిబిరాలు నిర్వహించి పేదల ఆరోగ్య పరిరక్షణ భద్రత పట్ల భరోసాను కల్పిస్తారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర మాట్లాడుతూ సర్వేలో గుర్తించిన వ్యాధులను ఏఎన్ఎం లాగిన్ లో హ్యాండ్ హోల్డింగ్ పర్సన్ వైద్యులకు చేరుస్తూ వైద్య సేవలు పారదర్శకంగా అందించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టా మన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, సర్పంచ్ రాయుడు వరలక్ష్మి, అదనపు డిఎంహెచ్ఓ సిహెచ్.భరత్ లక్ష్మి, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమలత, స్థానిక తహశీల్దార్ ఎ. శ్రీ పల్లవి, ఎంపిడిఒ జె.వెంకటేశ్వర రావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో డోర్ టు డోర్ సర్వే

ప్రజాశక్తి-అయినవిల్లి

వీరవల్లి పిహెచ్‌సి పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సెప్టెంబరు 19న ప్రారంభమై అక్టోబరు 18వ తేదీ వరకు డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ సునీల్ తెలిపారు. వీరవల్లిపాలెం, అడ్డంకివారిలంక జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండుకుదురు, తొత్తరమూడి-1, మాగం, శానపల్లి లంక, క్రాప, తొత్తరమూడి-2, కె.జగన్నాథపురం సచివాలయాల పరిధిలో సర్వే జరుగుతోందన్నారు. 25 సెప్టెంబరు నాటికి 6699 జనాభాను సందర్శించి బిపి పరీక్షలు 2,681, షుగర్ పరీక్షలు 2,541, టిబి 12, డెంగీ 9, మలేరియా 9, మూత్ర పరీక్షలు 7, హిమోగ్లోబిన్ 2,742 పరీక్షలు నిర్వహించామన్నారు. సర్వే అనంతరం మెడికల్ క్యాంపులు నిర్వహించి స్పెషలిస్ట్ వైద్యులచే వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అనేకమంది గ్రామ సచివాలయం పరిధిలో రోగులకు గ్రామ స్థాయిలో ప్రత్యేక వైద్యం చేయించుకునే లబ్ధి చేకూరనుంది.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలకు తరలిరావాలని పిలుపు

యుటిఎఫ్ జాతాకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-యంత్రాంగం

యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీకాకుళం నుంచి ప్రారంభమైన జాతా మంగళవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలు చోట్ల సాగింది. ఈ సందర్భంగా జిల్లాలో యుటిఎఫ్ జాతాలకు ఘన స్వాగతం లభించింది. వచ్చేనెల 1న విజయవాడలో నిర్వహించే స్వర్ణోత్సవ సభకు అందరూ తరలిరావాలని యుటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు.

మండపేట యుటిఎఫ్ జాతాకు జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ కొవ్వూరి గోపాలకష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండపేటలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక కరాచీ సెంటర్ లో యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర డివి.రాఘవు, ప్రధాన కార్యద కెఎస్ఎస్.ప్రసాద్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉన్నతికి కషి చేసిన సంఘం యుటిఎఫ్ అని పోరాట పటిమకు నిలువెత్తు నిదర్శనం ఈ జెండా అన్నారు. అక్టోబర్ 1న స్వర్ణోత్సవ సభకు అందరూ రావాలన్నారు. కార్యక్రమంలో గారా చిట్టిబాబు, గంటి వీర్రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జ్యోతిబసు, పి. వెంకటేశ్వ రరావు, సురేంద్ర, గోపిమూర్తి, ఎం.త్రినాధరావు, తాడి శ్రీనివాస్, పిఆర్‌సి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట ప్రపంచీకరణ నేపథ్యంలో కనుమరుగవుతున్న హక్కులను నిలబెట్టుకుని కొత్త హక్కుల సాధన మన ఉద్యమం ప్రధాన కర్తవ్యంగా తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డివి.రాఘవులు పిలుపిచ్చారు. వచ్చేనెల 1న విజయవాడలో జరిగే స్వర్ణోత్సవాల సభను జయప్రదం చేయాలని అన్నారు. అంబాజీపేటలో యుటిఎఫ్‌జాతా పర్యటించింది. జిల్లా అధ్యక్షులు పి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి బసు ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జివి.రమణ, ఎంటివి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శ పి. శ్రీనివాసరావు, మురళి, మురుగేష్, సిహెచ్.కేశవరావు, వి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో యుటిఎఫ్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

అమలాపురం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు పాఠశాలలో విద్యార్థుల సమస్యలపై పోరాటంలో యుటిఎఫ్ ముందు భాగంలో ఉందని రాష్ట్ర కోశాధికారి బి.గోపి మూర్తి అన్నారు. విద్యార్థుల హక్కులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం యుటిఎఫ్ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా అన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సంస్క రణలకు వ్యతిరేకంగా యుటిఎఫ్ కార్యక్రమాలు రూపొందించుకుని పోరాటం చేస్తోందని రాష్ట్ర కార్యదర్శి డివి.రాఘవులు అన్నారు. రామచంద్రపురం, మండపేట రావులపాలెం, కొత్తపేట, అంబాజీపేట మీదుగా యుటిఎఫ్ జాతా అమలాపురం యుటిఎఫ్ హోమ్ వద్దకు చేరుకుంది. తొలుత యుటిఎఫ్ హోమ్ వద్ద యుటిఎఫ్ సీనియర్ నాయకులు కడలి సత్యనారాయణ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గౌరవ అధ్యక్షులు ఎంటి వి.సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి బసు మాట్లాడుతూ వివిధ అంశాలపై పోరాటాల్లో యుటిఎఫ్ అగ్రభాగాన నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు పి.సురేంద్ర కుమార్ పిఎస్.శిరోమణి, జిల్లా కార్యదర్శి జివి.రమణ, టి.దుర్గాప్రసాద్, సిహెచ్ కేశవరం, పెన్నాడ శ్రీనివాస్, వై.మురళీమోహన్, వైవిఎస్ఎన్.బాలాజీ, కొప్పిశెట్టి శ్రీనివాస్, కడలి సత్యనారాయణ, జివి.గోపాలకృష్ణ, వి.బానోజీ రావు ఆర్ వీరస్వామి, మురుగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో యుటిఎఫ్ జాతా

అంబాజీపేటలో జరిగిన జాతాలో పాల్గొన్న యుటిఎఫ్ నేతలు

జిల్లాలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి వినతి

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీకి మంగళవారం శాసనమండలిలో విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలాపురం ఏరియా ఆస్పత్రి నందు 16 పడకల డయాలసిస్ కేంద్రం నడుస్తోందన్నారు. అయితే కొత్తగా వచ్చేటువంటి రోగులకు అడ్మిషన్లు యివ్వడానికి పడకల కొరత ఉందన్నారు. రాజోలు ప్రభుత్వాస్పత్రికి డయాలసిస్ కేంద్రానికి ప్రభుత్వం అనుమతి యిచ్చినా ఇంకా ప్రారంభం కాలేదన్నారు. జిల్లాలో రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలలోని 22 మండలాలకు గాను అమలాపురం ఏరియా ఆస్పత్రి నందు కేవలం 16 పడకల తో నడుస్తున్న డయాలసిస్ కేంద్రం సరిపోదన్నార. అమలాపురం ఏరియా ఆసుపత్రి నందు నడుస్తున్న డయాలసిస్ కేంద్రంలోని పడకలను పెంచాలన్నారు. రాజోలు, కొత్తపేట, మండపేట, రామచంద్రపురంలో కూడా డయాసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని శాసనమండలిలో మంత్రి విడదల రజనికి ఎంఎల్‌సి ఐవి వినతి పత్రం అందజేశారు. దీనిపై తగు నిర్ణయాన్ని వెంటనే తీసుకుంటామని మంత్రి ఎంఎల్‌సి ఐవికి హామీ యిచ్చారు.

పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి

పూడికతీత పనులకు రూ.20 లక్షల మంజూరు

ప్రజాశక్తి-అమలాపురం

రామేశ్వరం మొగ పూడిక తీత పనులకు సిఎస్ఆర్ నిధుల కింద రూ.20 లక్షలు మంజూరు చేశామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా నమోదు అవ్వడం, మొగ వద్ద డ్రైన్ల లో నీటి ప్రవాహం తక్కువ గా ఉండటం సముద్ర అలల ప్రభావం ఎక్కువగా ఉం డటం వలన గతం లో కంటే ఈ సంవత్స రం రామేశ్వరం మొగ ఎక్కువగా పూడికకు గురైందన్నారు. విషయాన్ని గుర్తించిన ఇరిగేషన్ అధికారులు, జిల్లా యంత్రాంగం రామేశ్వరం మొగ పూడిక తీత పనులు చేపట్టిందన్నారు.

జిల్లాలో1,641 పోలింగ్ కేంద్రాలు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో 1,641 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి అదనంగా1500 ఓటర్లు దాటిన చోట్ల, దూర భారాలను పరిగణన లో తీసుకుని మూడు పోలింగ్ కేంద్రాలను నూతనంగా ప్రతిపాదించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ సవరించిన షెడ్యూల్ పై సమీక్షిం చారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్ను విడుదల చేసిందన్నారు.

కార్టూ'నిజం'



29న దళిత హక్కుల పరిరక్షణ కోసం ధర్నా

అమలాపురంలో జరిగిన ర్యాలీలో ఆండ్రా మాల్యాద్రి

ప్రజాశక్తి- అమలాపురం

దళితుల హక్కులు- సామాజిక న్యాయం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టామని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి అన్నారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 29న విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని ఈ ఆందోళన పోరాటంలో దళిత ప్రజాసంఘాలు ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం దళిత హక్కుల పరిరక్షణ కోసమై మంగళవారం ఎపి వ్యవసాయకార్మిక సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో అమలాపురం నుంచి ముమ్మిడివరం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అమలాపురం హై స్కూల్ సెంటర్ నుంచి ప్రారంభించి గడియార స్తంభం, నల్లవంతెన, ఎర్రవంతెన, బట్నవిల్లి, అనాతవరం, మహిపాల చెరువు, ముమ్మిడివరంలోని వివిధ గ్రామాల్లో ఈ బైక్ ర్యాలీ సాగింది. కార్యక్రమానికి అంద్రా మాల్యాద్రి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ఈ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ళ స్వతంత్ర భారతదేశంలో నేటికి దళితుల పై దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. మణిపూర్లో జరిగిన ఘటనలపై ప్రధానమంత్రి మోదీ పల్లెత్తు మాట మాట్లాడకపోగా దాడులు చేసిన ద్రోహులకు రక్షణ కల్పించడం అత్యంత సిగ్గు చేటన్నారు. బిజెపి కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. రిజర్వేషన్లను అమలు చేయకుండా అనేక ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. మన రాష్ట్రంలో కూడా రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. దళితుల హక్కులను పాలక వర్గాలు కాలరాస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్, దళిత ప్రజా సంఘాల నాయకులు వడ్డి నాగేశ్వరరావు, యల మంచులు బాలరాజు, కెవిపిఎస్ ఉపాధ్యక్షులు ఎస్.తులసీరావు తది తరులు మాట్లాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జి.హరీష్ జి.మురళి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాము బాలయ్య కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు టి మోహనరావు, భీమాల శ్రీను, డివిఎస్ఎన్. శ్రీనివాస్, తాడి శ్రీరాంమూర్తి, పర్వతాలు సిద్ధార్థ, గెడ్డం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న ఆంద్ర మల్యాద్రి, కారెం వెంకటేశ్వరరావు

అంగన్‌వాడీల నిర్బంధం అన్యాయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల వర్కర్లు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ శాంతియుతంగా బయలుదేరిన తమను నిర్బంధించడం అన్యాయమని అన్నారు. అనంతరం అంగన్‌వాడీలు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.దైవ కృప, పి.అమూల్య, కె.కుమారి, కె.సునీత, కె.భవాని, జి.వెంకటలక్ష్మి, ఎన్. విజయలక్ష్మి, జి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి - అంబాజీపేట

రైతుల నుంచి నేరుగా కొబ్బరికాయలు సేకరించి వెయ్యికి రూ.15 వేలు మద్దతు ధర ఇవ్వాలని కొబ్బరి రైతుల రాష్ట్ర సంఘం కన్వీనర్ కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర నాయకులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబాజీపేటలో ఇటీవల నాఫ్డ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని ఎంఎల్ఎ, ఎంపీలు ప్రారంభించారు. కానీ కొనుగోలు చేయకపోవడంలో కారణాలు ఏమిటని ప్రశ్నించారు. రైతుల పేర్లు నమోదు వంటి సాంకేతిక అంశాలు పూర్తి అయితే కానీ కొనుగోలు జరగవని అధికారులు చెప్పారన్నారు. రైతుల నుంచి కొబ్బరి సేకరణ చేయడానికి సాంకేతిక కారణాలు చెప్పడం అన్యాయమన్నారు. కొబ్బరి కి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.10,860, బంతి కొబ్బరి క్వింటాల్ కు రూ.11,500 ఏమాత్రం సరిపోదన్నారు. కార్యక్రమంలో కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కెవి.రామకృష్ణ, పి.అచ్యుత రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

కేశవరం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థలపరిశీలన మంగళవారం జరిగింది. ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్న బాబు, తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, అమలాపురం, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, మార్గాని భరత్ రామ్‌ల సహకారంతో కేశవరం ఫ్లైఓవర్ పనులకు ముందుకు సాగుతూ ఉండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

100 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని శివల గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మందిని పరీక్షించారు. గ్రామ సర్పంచ్ అనసూరి సాయిబాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అమలాపురం కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన దష్టిలోపం ఉన్న రోగులను గుర్తించి వారికి ఉచిత ఆపరేషన్లు చేస్తామని కిమ్స్ హాస్పిటల్ లో వీరికి కళ్ళజోళ్లు అందజేస్తామని కంటి వైద్యులు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయి తో పాటు గ్రామ ఉప సర్పంచ్ ఎం.సుబ్బు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

13వ రోజుకు టిడిపి రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-మండపేట

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అక్రమ కేసుల నుంచి చంద్రబాబు త్వరగా బయటికి రావాలని నినాదాలు చేశారు. పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, వాద ప్రసాద్ రావు, షేక్ సలీంలు దీక్ష చేసేవారికి సంఘీభావం తెలిపారు. **అమలాపురం** చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా పట్టణంలో అమలాపురం నియోజకవర్గ రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రి రామస్వామి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరికి కాపునాడు నాయకుల సంఘీభావం

ప్రజాశక్తి-అయినవిల్లి

రాజమహేంద్రవరంలో నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని మంగళవారం కలిసి కాపునాడు నాయకులు తమ సంఘీభావం తెలిపారు. అనంతరం కాపునాడు ఉమ్మడి తెలుగు రాష్ట్ర అధ్యక్షులు పురంశెట్టి మంగారావు మాట్లాడుతూ ఒక మాజీ సిఎంను ఇబ్బందులకు గురిచేయడం తగదని, కాపునాడు తరపున ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

నేడు కాట్రేనికోనలో 'స్పందన'

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధి లోని కాట్రేనికోన మండల పరిషత్ అభివద్ధి అధికారి కార్యాలయంలో ఈ నెల 27వ తేదీ బుధవారం మండల స్థాయి ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి మండల స్థాయి స్పందన కార్య క్రమాన్ని సద్వినియోగపరుచుకుని, తమ తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎస్‌టియు జిల్లా అధ్యక్షునిగా సత్యనారాయణ

ప్రజాశక్తి-అయినవిల్లి

జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) అధ్యక్షునిగా అయినవిల్లి మండలం యంపిపి స్కూల్ వీరవిల్లిపాలెం మెయిన్ పాఠశాల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న నేరేడుమిల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అత్యవసరంగా జరిగిన సర్దుబాటులో భాగంగా గత అధ్యక్షుడు రాజీనామా నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది. సుమారు 34 సంవత్సరాల సుదీర్ఘమైన అనుభవం నేపథ్యంలో గల ఆయనను రాష్ట్ర శాఖ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయడం పట్ల ఎస్‌టియు అయినవిల్లి మండల శాఖ హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం అభినందనలు తెలిపింది.ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పోతంశెట్టి దొరబాబు, పసుపులేటి శ్రీనివాస్ దడాల రాజశేఖర్, జి.భీముడు, కె.సిద్ధార్థ, జె.భీమారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ 128వ జయంతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కాజులూరు గ్రామంలోని చాకిరేవు మెరక వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి మంగళవారం పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రజక కులంలో పుట్టిన వీరవనిత చాకలి ఐలమ్మ 128 జయంతి కార్యక్రమం రజక సంఘం నాయకుడు కమిడి వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి సేన నియోజకవర్గం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట పటిమ ను కొనియాడారు. ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిందన్నారు. అనంతరం ఆమె చేసిన త్యాగాలను వక్తలు కొనియాడారు. రజకులను సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవించాలని చాకలి అనే పదాన్ని ప్రభుత్వం తక్షణం తొలగించి, రజకుల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రత్యేక జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కె.వెంకట రమణ, కె.గంగాధర్, కొండయ్య, కె.సర్వేశ్వరరావు, దుర్గా ప్రసాద్, ఎం.ప్రసాద్, సతీష్, నీలాద్రి, యస్.శ్రీను, పి. పోలయ్య, టి. వీరాజు, బివి.రమణ, బివి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

హమారా ప్రసాద్‌పై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, అటువంటి మహోన్న త వ్యక్తిని అవమానపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని మాల మహానాడు మండల కన్వీనర్ కొంకి వెంకటబాబ్జి డిమాండ్ చేశారు. హమారా ప్రసాద్ వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం భీమనపల్లి బాలుర వసతిగృహంలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బీర వెంకటరావు, మాల మహానాడు నాయకులు గెద్దాడ బుద్ధరాజు, పండు రాజేష్, సఖిలే పథ్విరాజ్, పెయ్యల కొండబాబు, కొంకి బాలకష్ణ, బొంతు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్ తదితరులు

ఎంఎంసి భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన రైతు బజార్ లో మార్కెటింగ్ కమిటీ నూతన భవన నిర్మాణం కోసం మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దంగేటి డోలామణి రుద్ర స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఛైర్‌పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి మార్కెట్ కమిటీ కి నూతన భవనాన్ని నిర్మించాలని ధఢ సంకల్పంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి విశ్వరూప్, స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో త్వరలోనే భవన నిర్మాణ పనులు చేపడతామన్నారు. భవన నిర్మాణ ప్లాన్, కొలతలు తదితర అంశాలను అధికారులు పరిశీలించారని, జిల్లా కేంద్రం అవడంతో భవన నిర్మాణం విశాలంగా ఉండాలనే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ఛైర్‌పర్సన్ తో పాటు వ్యవసాయ మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్ సుధాకర్, మార్కెటింగ్ డిఇ వెంకటేశ్వరరావు, ఎడిఎం కెఎస్‌వి.విశాలాక్షి, మార్కెట్ కమిటీ సెక్రటరీ వి రామకష్ణ , మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

బండారులంకలో లక్ష్మీ గణపతి ఆలయం వద్ద గ్రామ పెద్దల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన కెమెరాలను మంగళవారం అమలాపురంరూరల్ ఎస్ఐ పరదేశి పరిశీలించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఆలయాల వద్ద చోరీ వంటి సంఘటనలు జరగకుండా కెమెరాలు ఏర్పాటు చేసిన దాతలను అభినందించారు. కమిటీ సభ్యులు ఆలయాలపై నిఘా ఉంచాలని తెలిపారు.

అంధ విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి-మండపేట

ప్రవక్త మహమ్మద్ ప్రవక్త యువతరానికి స్ఫూర్తి అనే నినాదంతో ఐడియల్ యూత్ మూవ్ మెంట్ సంస్థ ఈనెల 21 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం కార్యక్రమంలో భాగంగా స్థానిక అంధుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండపేట ఐవైయం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, సంస్థ కార్యదర్శి జాబిర్, సభ్యులు రెహ్మాన్, మున్నా, రహీం పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

హిజ్రాలకు ఒకరోజు జైలు శిక్ష

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం లచ్చి పాలెం వద్ద జాతీయ రహదారి 216పై వాహనాలపై వెళుతున్న వారిని ఆపి ఇబ్బందులకు గురిచేసిన కారణంగా ఏడుగురు హిజ్రాలకు కోర్టు ఒకరోజు జైలు శిక్ష విధించిందని కోరింగ ఎస్ఐ పి.శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. ఈనెల 15న రోడ్డు పక్కన కారు ఆపి ఫోను మాట్లాడుతున్న ఒక వ్యక్తిని ఇబ్బంది పెట్టి డబ్బులు డిమాండ్ చేయడంతో పాటు, రహదారిపై వెళ్తున్న వ్యక్తులను హిజ్రాలు ఇబ్బందులకు గురి చేస్తున్నార న్నారు. దీనిపై మంగళవారం హిజ్రాలను అదుపులోకి తీసుకుని కాకినాడ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద హాజరు పర్చగా ఒక రోజు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

వృద్ధుడిని ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు,జాలర్లు

గోదావరిలో దూకిన వృద్ధుడు
-ప్రాణాలను కాపాడిన జాలర్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గోదావరిలో దూకిన ఓ వృద్ధుడి ప్రాణాలను చేపల వేట సాగిస్తున్న జాలర్లు కాపాడారు. మంగళవారం మధ్యాహ్నం 60 ఏళ్ల వృద్ధుడు రోడ్డు కం రైలు బ్రిడ్జి పై నుంచి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదే సమయంలో బ్రిడ్జి దిగువన గోదావరిలో చేపల వేట చేస్తున్న జాలర్లు వెంటనే స్పందించి ఆ వృద్ధుడిని ఒడ్డుకు చేర్చి టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన ప్రాంతానికి చేరుకున్న పోలీసులు ఆ వృద్ధుడిని హుటాహుటీన రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. సమాచారం వచ్చిన వెంటనే స్పందించి ఆపదలో ఉన్న ఆ వృద్ధుడిని ఆసుపత్రికి తరలించిన పోలీసులను జిల్లా ఎస్‌పి జగదీష్ అభినందించారు.

హత్యకు దారితీసిన వాగ్వాదం

ప్రజాశక్తి -కొత్తపేట

మద్యం సేవిస్తుండగా జరిగిన వాగ్వాదంలో ఒక వ్యక్తి హత్యకు గురయ్యాడని రావులపాలెం సిఐ రజినికుమార్ తెలిపారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన కొమ్మూరి పరబ్రహ్మశాస్త్రి(41), సహజీవనం సాగిస్తున్న మహిళ, కొంత మంది స్నేహితులు, కాకినాడకు చెందిన గెడ్డం నాగభూషణంతో కలిసి ఆదివారం కాకినాడకు వచ్చారు. పరిసర ప్రాంతాల్లో దేవాలయాలను దర్శించుకున్నాడు. అక్కడ నుంచి కొత్తపేట మండల మందపల్లి శనేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకం చేయించుకొనేందుకు సోమవారం సాయంత్రం వచ్చారు. అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో గుడి సమీపంలో ఉన్న సచివాలయం వద్ద పరబ్రహ్మ శాస్త్రి, నాగ భూషణం కలిసి మద్యం సేవించారు. ఈ సమయంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ వాగ్వాదంలో నాగభూషణం మద్యం సీసాతో పరబ్రహ్మం తలపై కొట్టాడు. పగిలిన సీసాతో ఛాతిపై పొడిచాడు. శాస్త్రి కేకలు వేయడంతో తనతో పాటు వచ్చిన స్నేహితులు అక్కడికి చేరుకున్నారు. రక్తపు మడుగులో ఉన్న పరబ్రహ్మంను కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయాన్ని మృతుని భార్య శారదకు సమాచారం ఇచ్చారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ వి.మణికుమార్ కేసు నమోదు చేశారు. సిఐ రజనీకుమార్ దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

రూ 2. లక్షల మద్యం బాటిళ్ల ధ్వంసం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురంలో రూ.2లక్షల విలువైన అక్రమ మద్యాన్ని ఎస్ఇబి పోలీస్‌లు మంగళవారం ధ్వంసం చేశారు. అడిషినల్ ఎస్‌పి అడ్మిన్ ఖాదర్‌బాషా, అమలాపురం అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పి శివరామరాజు ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి జులై 31 వరకు 50 కేసుల్లో పట్టుబడిన 1,143 మద్యం సీసాలను ధ్వంసం చేశారని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కె.మాచరయ్య, మహిళా పోలీసు టేకుమూడి కామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు .

సామర్లకోట-పిఠాపురం బస్ సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట-పిఠాపురం బస్సు సర్వీసు ఎట్టకేలకు మంగళవారం తిరిగి ప్రారంభమయ్యాయి. నాలుగేళ్ల క్రితం సామర్లకోట-పిఠాపురం రోడ్డులో గల చిన్న ఏలేరు వంతెన కూలిపోయింది. అప్పటి నుంచి ఈ సర్వీసు నిలిచిపోయింది. ఇటీవల సామర్లకోటలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా మానవ హక్కు సంఘం, పలువురు ప్రజాప్రతినిధులు కలెక్టర్ కృతికా శుక్లాకు ఫిర్యాదు చేశారు. ఆమె స్పందించి ఆర్‌టిసి యాజమాన్యంతో మాట్లాడారు. దీంతో మంగళవారం నుంచి తిరిగి ఈ సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎఫ్‌సిఐ కారకలాపాలపై అవగాహన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

భారత ఆహార సంస్థ(ఎఫ్‌సిఐ) కార్యకలాపాలపై సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. సామర్లకోటలో ఎస్‌సిఐ డిపో కార్యాలయాన్ని మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాల విద్యార్థులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సిఐ డిపో మేనేజర్ ఎస్.సందీప్, ఎఫ్‌సిఐ అధికారులు వై.శ్రీనివాసరావు, కె.ఏడుకొండలు మాట్లాడారు. బియ్యం సేకరణలో ఎఫ్‌సిఐ పాత్రను వివరించారు. నాణ్యతా ప్రమాణాలను పరీక్షించే విధానాలు, పోర్టిఫైడ్ రైస్, రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ డైసీ, హెచ్ఎం సిస్టర్ జాయ్‌సీ, ఉపాధ్యాయులు రవికుమార్, సత్యనారాయణ, శిరీష పాల్గొన్నారు.

నిందితుడిని వెంటనే పట్టుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

బాలిక ప్రవీణకుమారిని హత్య చేసిన నిందితుడిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సదా కాలనీలోని టిడిపి కార్యాలయంలో ప్రవీణ్‌కుమారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, టిడిపి మండల అధ్యక్షులు కొత్తెం వెంకటశ్రీనివాసరావు, కె.రాజు, ఎలిశెట్టి నాని, అరవిందకుమార్, నూనె రామారావు, కందుల విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక ఎలుకల నివారణకు సహకరించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సామూహిక ఎలుకల నివారణ రైతులందరూ సహకరించాలని ఎఒ బి.జ్యోతి అన్నారు. ప్రతి పంటకు అత్యధికంగా నష్టం కలిగించేవి ఎలుకలేనన్నారు. వాటిని సామూహికంగా నిర్మూలించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎలుకుల నివారణ మందును అందిస్తామన్నారు. ఏకకాలంలో ఈ మందును వినియోగించడం ద్వారా ఎలుకల నివారణ సాధ్యమవుతుందన్నారు.

మహిళకు ఇళ్ల పట్టా అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోటకు చెందిన తూరపాటి దుర్గాదేవికి కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఇంటి పట్టా అందించారు. సామర్లకోటకు చెందిన ఆమె నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకంలో ఇంటిస్థలం కేటాయించాలని ఇటీవల కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ ఆమెకు స్థానిక ఇటిసి సమీపంలోని లే-అవుట్‌లో స్థలం కేటాయించారు. సోమవారం సామర్లకోటలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఈ మేరకు పట్టా అందించారు. తనకు ఇళ్ల స్థలం కేటాయించిన ముఖ్యమంత్రికి, కలెక్టర్‌కు దుర్గాదేవి ధన్యవాదాలు తెలిపారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సమస్యల పరిష్కారానికి శెట్టిబలిజ కులస్తులు ఐక్యంగా ఉండాలనిశెట్టిబలిజ సంఘం పెద్దాపురం నియోజకవర్గం కన్వీనరు పెంకే వెంకటలక్ష్మి అన్నారు. హుస్సేన్‌పురంలో మంగళవారం శెట్టిబలిజ కులస్తుల సమావేశం పలివెల చంద్రశేఖర్ అధ్వర్యంలో నిర్వహించారు. పెంకె వెంకటలక్ష్మి, పెద్దాపురం మండల అధ్యక్షులు చిమ్మా గోవింద్, పెంకె వేణుగోపాల్, దొంగ ముసలయ్య, కాకరపల్లి తాతబ్బాయి, వాసంశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య అదనపు డాక్టర్ రమేష్ కోరారు మండలంలో పొన్నాడ చర్చి వీధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య, సురక్ష కార్యక్రమ సర్వేను, పరీక్షలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 16నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటా సర్వే కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈనెల 30న కొత్తపల్లిలో నిర్వహించే ఆరోగ్యశ్రీ శిబిరంలో సర్వేలో గుర్తించిన వారికి వైద్యం అందిస్తారన్నారు. ఈ మేరకు టోకెన్లను పంపిణీ చేవారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణారావు, సూపర్‌వైజర్ అప్పారావు, ఆశాలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నూరు శాతం
ఈ-క్రాప్ నమోదు చేయాలి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో నూరు శాతం ఈ-క్రాప్ నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ విజయకుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని తాళ్లూరు, మల్లేపల్లి, యర్రంపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. మండలంలో ఈ-క్రాప్ నమోదు 75 శాతం పూర్తి అయ్యిందన్నారు. సెప్టెంబర్ 30 నాటికి నూరుశాతం పూర్తి చేయాలన్నారు. ఆర్‌బికెల్లో ఎలుకల నివారణ మందు అందుబాటులో ఉందన్నారు. రైతులు సామూహిక ఎలుకలు నిర్మూలన చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ సద్గురుమూర్తి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

సిసి రోడ్డు పనులు ప్రారంభం

సామర్లకోట రూరల్ : సామర్లకోట 20వ వార్డులోని విఘ్నేశ్వర థియేటర్ ఎదురుగా ఉన్న నెంబర్ టు మార్కెట్ నుంచి నీలమ్మ చెరువు రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు దవులూరి సుబ్బారావు, 20వ వార్డు కౌన్సిలర్ చిట్టిమని రాఘవ శ్రీనివాస్‌లు కొబ్బరికాయ కొట్టి ఈ పనులను ప్రారంభించారు. రూ.8లక్షలతో 80 మీటర్లు సిసి రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిట్టిమణి శ్రీనివాస్, కాంట్రాక్టర్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

ఆదిత్యలో 'స్మార్ట్ ఇండియా హాక్‌థాన్'

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన 'స్మార్ట్ ఇండియా హాకథాన్' విజయవంతంగా ముగిసింది. సుమారు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజ్ఞానదాయకంగా సాగిందన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా డాక్టర్ ఎం.రాహుల్‌భారతి, డాక్టర్ ఎం.రవీంద్ర, డాక్టర్ వి.స్వామినాథ్, డాక్టర్ ఇనాముల్ హుస్సేన్, డాక్టర్ రామకష్ణ వ్యవహరించారు. ఈ సమావేశంలో అకడమిక్ డీన్ డాక్టర్ పుల్లెల రవికుమార్, విభాగాధిపతి డాక్టర్ జిఎస్ఎన్.మూర్తి, కో-ఆర్డినేటర్ డివి. రవికుమార్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో షాపుల తనిఖీ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ కలెక్టరేట్‌లో ఉన్న షాపులను డిఆర్ఒ శ్రీధర్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపుల నుంచి రావాల్సిన బకాయిలు, షాపులపై వచ్చిన ఇతర ఫిర్యాదుల మేరకు ఈ తనిఖీలు చేపట్టామని డిఆర్ఒ తెలిపారు. షాపుల యజమానులను డాక్యుమెంట్లు తీసుకుని బుధవారం తనను కలవాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఎఒ శ్రీనివాస్ తదితరులున్నారు.

తునిలో 'మన మున్సిపాలిటీ... మన బాధ్యత'

కోటనందూరు : తుని పట్టణంలోని 30, 2వ వార్డుల్లో 'మన మున్సిపాలిటీ.. మన బాధ్యత' కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఏలూరి సుధాబాలు ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, గాంధీ సత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ చైర్మన్ క్వాజా, 30 వార్డ్ కౌన్సిలర్ సిద్ధిరెడ్డి గౌరీ వనజ, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

జగన్‌పాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

ప్రజాశక్తి - కోటనందూరు

జగన్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని టిడిపి తుని నియోజవర్గ ఇన్‌ఛార్జి యనమల దివ్య అన్నాడు. టిడిపి నాయకులు యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో 'మీ ఇంటికి మీ దివ్య' కార్యక్రమాన్ని మంగళవారం తునిలో 12వ వార్డులో నిర్వహించారు. ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు ప్రకటించిన మినీమేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. జగన్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా మారిందని విమర్శించారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు మాట్లాడుతూ జగన్ రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయాలనే దుర్బుద్ధితోనే టిడిపి అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టించారన్నారు. అనంతరం టిడిపి, జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో జగన్ నిరంకుశతత్వాన్ని నిరసిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, నాయకులు మోతుకూరు వెంకటేష్ పోల్నాటి శేషగిరిరావు, లోవరాజు, ఇనుగంటి సత్యనారాయణ, కరపా అప్పారావు, గాడి రాజబాబు లెక్కల భాస్కరరావు, చింతమనీడి అబ్బాయి, మళ్ళ గణేష్, దంతులూరు శ్రీనివాసరాజు, రామచంద్రరాజు, కె.బాలాజీ, పి.రాంబాబు, ఎస్.జగన్మోహన్, జనసేన నాయకులు చోడిశెట్టి గణేష్, బొప్పన రాంబాబు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ మహిపాల రమేష్‌బాబు, తండ్రి: మహిపాల పుల్లేశ్వరరావు గార్కి మాచవరం గ్రామంలో గల డాక్యుమెంట్ నెంబర్ 905/2022 పారీఖత్తు డాక్యుమెంట్ పొందియున్నారు. సదరు ఆస్తిని గృహ నిర్మాణం చేయుట కొరకు వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అమలాపురం బ్రాంచి నందు ఋణం తీసుకొనుచున్నారు. సదరు ఆస్తికి సంబంధించి లింకు డాక్యుమెంట్ ఒరిజినల్స్ రిజిస్టర్ దస్తావేజు నెంబర్ 905/2022 (తేది: 14-03-2022) ఈ రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్‌కు లింకు డాక్యుమెంట్‌గా ఉన్న 1519/2020 (తేది: 06-07-2020) ఈ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం మాచవరం ఇంటి దగ్గర నుండి అమలాపురం వచ్చే దారిలో పడిపోవటం జరిగింది. వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అమలాపురం బ్రాంచి నుండి నా క్లయింట్ ఋణాన్ని వినియోగించుకుంటున్నారు. ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయిన దృష్ట్యా ప్రత్యామ్నాయంగా పారీఖత్తు 1893/2021 మరియు 1401/2012 యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ సదరు బ్రాంచ్‌కు అవసరమైన అన్ని డాక్యుమెంట్స్‌తో పాటు డిపాజిట్ చేస్తున్నారు. కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ కనుగొన్న లేదా దొరికినవారు ఈ దిగువ ఇవ్వబడిన చిరునామాకు లేదా పైన తెలిపిన నా క్లయింట్ చిరునామాకు వాపస్ చేయగలరు. ఇంకనూ తెలియజేయనది ఏమనగా ఈ డాక్యుమెంట్స్ దొరికినవారు ఎవరైన వీటిని వినియోగించిన ఎడల చట్ట విరుద్ధమగును మరియు వారిపై అవసరమైన చట్టమైన చర్యలు తీసుకొనబడును. కావున ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఎన్.రమేష్
అడ్వకేట్ & నోటరీ
అమలాపురం, సెల్: 8008027999

లింకు డాక్యుమెంట్ పోయినవి

పశ్చిమగోదావరి జిల్లా, పెంటపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామానికి చెందిన ఉండవల్లి మణి, S/o. శివ అను నాకు డాక్యుమెంట్ నెంబరు 243/1997 కు చెందిన నా యొక్క వ్యక్తిగత పనుల నిమిత్తం ప్రత్తిపాడు నుండి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణం ది. 16-09-2023వ తేదీన మోటారు సైకిల్‌పై వస్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. దొరికినవారు ఈ నెంబరుకు తెలియజేయవలెను.

ఉండవల్లి మణి
సెల్: 99124 22201

సర్టిఫికెట్స్ పడిపోయినవి

చొల్లంగి రవితేజ, తండ్రి: శ్రీనివాసరావు, ముమ్మిడివరం నగర పంచాయతీ, క్రాప చింతలపూడి రాయుడుపాలెం గ్రామ వాసిని. ది. 25-09-2023న నేను నా పదో తరగతి (ఎస్ఎస్‌సి), ఇంటర్మీడియట్ మార్క్స్ మెమోలను జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి ముమ్మిడివరం సెంటర్‌కు వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

చొల్లంగి రవితేజ
తండ్రి: శ్రీనివాసరావు, డోర్ నెం. 1-183
రాయుడుపాలెం, క్రాప చింతలపూడి
ముమ్మిడివరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 7659957679

IN THE COURT OF THE 5TH ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
O.S. No. 168/2023

Between:
THE KARNATAKA BANK LTD.,
a banking company, Regd. under the companies Act 1913, having its Regd. Office at Mahaveer Circle, Mangalore and a Branch Office amongst other Branches at Kakinada, Rep. by its Branch Manager **Gurrala Ananda Babu,**
S/o. Gurrala Musalayya, Kakinada.
...Plaintiff
and
VASIREDDY KAMARAJU ...Defendant
Defendant : **Vasireddy Kamaraju,**
S/o. Vasireddy Gandhi, Business, Aged 38 Years, Hindu, D.No. 30-10-03, Atham Vari Veedhi, Suryanarayanapuram, Kakinada Urban, KKD JCJC.

పై నెంబరు దావా యందు ప్రతివాది గారైన మీకు పై కోర్టువారు ఆర్డరు ప్రకారం ఎన్నిసార్లు దావా యందు సమన్లు రిజిష్టరు పోస్టు ద్వారా అమలు జరుగలేనందున మరియు కావాలనే ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయుచూ తప్పించుకుని తిరుగుచున్నారు. సదరు దావా యందు దావా సమను అమలు నిమిత్తం **ది. 13-10-2023 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ అక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియపర్చుకొనవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షమున తీర్పు తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

VEMURI CHANDRA MOULI
Ch.M.V.S. Venu Gopala Rao,
D.R.V. Saran Deepak, Advocates
#67-7-4/7A, Near Andhra Bank,
Ashok Nagar, KAKINADA - 3.
Kakinada
Dt: 26-9-2023 Ph: 0884 - 2343562, 9849545912

IN THE COURT OF THE 6TH ADDL. DISTRICT JUDGE: AT KAKINADA
G.O.P. 45/2023

Between :
KADULURI VEERA PRABHA
W/o. (Late) Satya Ravi Chandra Sekhar, D.No. 66-2-9, Narasanna Nagar, Kakinada (In the matter of
1) Kaduluri Sai Phanindra Vivek Manohar
2) Kaduluri Bhanu Anjana Sri Abhiram)
...Petitioners
and
NIL ...Respondents

పై నెంబరు పిటీషనులో షెడ్యూలు ఆస్తిలోని మైనర్లు అయిన Kaduluri Sai Phanindra Vivek Manohar, Kaduluri Bhanu Anjana Sri Abhiram వార్ల తాలూకు 2/3వ వంతు అనిర్దిష్టపు ఆస్తిని విక్రయించుటకు ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో పై నెంబరు కోర్టులో వాయిదా **ది. 01-11-2023 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరు అయి అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేనిచో పిటీషను ఖరారు చేయుదురని తెలియజేయడమైనది. యిందుతో సెపరేట్ షెడ్యూలు అటాచ్ చేయడమైనది.

SCHEDULE : East Godavari District, present Kakinada District, Kakinada Urban Mandal, Kakinada SRO limits, previously Kakinada Municipality, presently Kakinada Municipal Corporation Area, Ward No. 29, Block No. 26, Sirivella Atchutapuram Village, H/o. Kakinada Suryaraopeta, Patta No. 27, S.No. 162/2, full extent Ac. 2-51 Cents, in which middle 310 Sq. Yards Site, Assessment No. 1060028448, D.No. 66-2-9, titled house and site, in which eastern side 125.33 Sq. Yards or 104.78 Sq. Mts., previously titled house and site and at present RCC building and site bounded by: **East:** 24'-0" or 3-71 Mts. - Rajaveedhi; **West:** 24'-0" or 7-31 Mts. - House and site of Gopala Krishna; **North:** 47'-0" or 14-32 Mts. - Way; **South:** 47'-0" or 14-32 Mts. - House and site of Rajarapu Gopalarao.

Within the boundaries 125.33 Sq. Yards or 104-78 Mts. Site and RCC building therein with all fittings, roof, doors and windows, cupboards, current fittings No. 1455443306-003306, 1455443306-007837 electrical service connections, meters, deposits usual ways, water rights with all easement rights.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

K. CHANDRA SEKHAR, M.Com, B.L.,
Advocate - Notary
KAKINADA - 2. Mobile : 9848154380

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No.26 /2019

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rajahmundry Branch, Rep. By it's Foreman,
...Disputant
And
Madakam Akkamma **& Others**
...Opponents

Notice to Opponents 1,6,7
1.Madakam Akkamma, W/o. Bonasi Venkata Ramama. Hindu. aged.50 years. Employee. S.G.T. M.P.U.P School. Seethapalli. Rampachodavaram Mandal, R/o. D.No.1-43. Seethapalli. Rampachodavaram Mandal, E.G.Dist.
(Opponent-1)
6. Mulaparthi Gowri Sankar. S/o. Ramarao, Hindu, aged 42 Years. Employee, P.E.T. G.T.W.A.High School, Bandapalli. Rampachoda varam Mandal, R/o.D.No. 1-25. Indukuru. Devipatnam Mandal. E.G.Dist.
(Opponent-6)
7. Bonasi Venkata Ramana, S/o. Venkataiah, Hindu, aged 40 Years, Employee. Lecturer. Psychology. Hanna College, Gokavaram. R/o. D.No.1-43, Seethapalli, Rampachoda varam Manal. E.G.Dist.
(Opponent-7)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 05-10-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 05-10-2023 at 10:30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 05-10-2023
MD. M.CHISTI.,
Advocate
KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No.242/2021

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Amalapuram Branch, Rep. By it's Foreman,
...Disputant
And
Vatsawai Subba Raju **& Others**
...Opponents

Notice to Opponents 3
3. Korumilli Satyanarayana Murthy, S/o. Satyanarayana Murthy, Hindu, aged 56 Years, Employee, School Assistant, Z.P.P.High School, Vanapalli, Kothapeta, R/o D.No. 3-199, Near I.S.Raju Hospital Street, Kammireddy Palem, Kothapeta Mandal, E.G.Dist.,
(Opponent-3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 05-10-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 05-10-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:05-10-2023
MD. M.CHISTI.,
Advocate
KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No.13 /2021

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rajahmundry Branch, Rep. By it's Foreman,
...Disputant
And
Bonasi Venkata Ramana **& Others**
...Opponents

Notice to Opponents 1 & 2
1. Bonasi Venkata Ramana, S/o. Venkatayya, Hindu, aged 42 Years, Employee, Principal, Ratna Solomon College of Elementary Education, Krishnunipalem, Gokavaram, R/o. D.No.1-43, Seetapalli. Rampachoda varam Mandal, E.G.Dist.
(Opponent-1)
2. Madakam Akkamma, W/o.Bonasi Venkata Ramana, Hindu, aged 51 Years, Employee. Secondary Grade Teacher, M.P. U.P School, Seetapalli, Rampachodavaram Mandal, R/o D.No.1-43, Seetapalli, Rampachoda varam Mandal, E.G.Dist.
(Opponent-2)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 05-10-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 05-10-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:05-10-2023
MD. M.CHISTI.,
Advocate
KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No.156 /2020

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Amalapuram Branch, Rep. By it's Foreman,
...Disputant
And
Neredimilli Satyanarayana **& Others**
...Opponents

Notice to Opponents 1 & 5
1. Neredimilli Satyanarayana, S/o. Venkata Rao, Hindu, aged 55 Years, Employee, Head Master, M.P.P.Primary School, D.Gannavaram, P.Gannavaram Mandal, R/o. D.No.9-75, Namadivari peta, Thotharamudi, Ainavilli Mandal, E.G.Dist.
(Opponent-1)
5. Yalamanchili Roja Pushpa, W/o. Dharma Raju, Hindu, aged 45 Years, Employee, Kamati, S.W Girls Hostel, Edarapalli, Amalapuram, R/o.D.No.12-2-48/1, Padmani peta, Near Black Bridge, Amalapuram, E.G.Dist.
(Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 05-10-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 05-10-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:05-10-2023
MD. M.CHISTI.,
Advocate
KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No.245/2021

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Kakinada-2 Branch, Rep. By it's Foreman,
...Disputant
And
Suragala Goutam Kumar **& Others**
...Opponents

Notice to Opponents 1,,2,3
1. Suragala Goutam Kumar, S/o. Simhachalam, Hindu, aged 52 Years, Private Employee, Principal, Sree Vidya Neketan, Valasapakala, Kakinada, R/o D.No.2-123, 1st Ward, Valasapakala, Kakinada, E.G.Dist.
(Opponent-1)
2. Yerramilli Sujana, D/o.Sundara Ramayya, Hindu, aged 31 Years, Employee, Canara Bank, Nagamallithota, Kakinada, R/o D.No.4- 248/3, Simhadri Nagar-2, Ramalayam Street, Valasapakala, Kakinada, E.G.Dist.,
(Opponent-2)
3. Mulupuri Janardhana Rao, S/o.Rama Joga Rao, Hindu, aged 49 Years, Employee, Officer (F&A), Visakha Dairy, Visakhapatnam, R/o D.No.1-1-70, Vivekanandha Colony, Akkireddy Palem, Visakhapatnam.
(Opponent-3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 05-10-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 05-10-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 05-10-2023
MD. M.CHISTI.,
Advocate
KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No.249 /2021

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Kakinada-2 Branch, Rep. By it's Foreman,
...Disputant
And
Katta Edukondalu **& Others**
...Opponents

Notice to Opponents 2,3,4
2. Katta Appa Rao, S/o.Venkata Rao, Hindu, aged 51 Years, Employee, Police Head Constable-3069, Spl.Party (ANS), Kakinada, R/o. D.No.D- 5/33, Reserve Police Line, Bhanugudi Junction, Kakinada, E.G.Dist.
(Opponent-2)
3. Bitra Lova Rajesh, S/o. Venkateswara Rao, Hindu, aged 37 Years, Private Employee, R/o D.No. 4-1-12, Ganapathi Street, Kameswari Nagar, Kakinada, E.G.Dist.,
(Opponent-3)
4. Koppisetti Vani, W/o.Padmakara Rao, Hindu, aged 37 Years, Private Employee, R/o.D.No.13-1-65, Kapil chit(Kosta) Pvt.Ltd, Opposite Appolo Hospital, Vadravu Plaza,, Mani Road, Kakinad, E.G.Dist.,
(Opponent-4)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 05-10-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 05-10-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 05-10-2023
MD. M.CHISTI.,
Advocate
KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No.365 /2019

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Tuni Branch, Rep. By it's Foreman,
...Disputant
And
Dadala Sasi Kumar **& Others**
...Opponents

Notice to Opponents 3 & 5
3. Kollapu Vijaya Bhaskara Rao, S/o. Naganna, Hindu, aged 50 Years, Employee, School Assistant, Z.P.P.High School, V.Kothuru, Tuni Mandal, R/o.D.No.5-45-10. Teachers Colony, Veeravarapupeta, Tuni, E.G.Dist.
(Opponent-3)
5. Dadala Srinivas, S/o..Chantabbai, Hindu, aged 43 Years, Employee, Assistant Executive Engineer-Civil, A.P GENCO, Vijayawada, R/o.Flat No.202, Kamala Residency. Gaddetivari Street, Currency Nagar, Vijayawada, Krishna District.
(Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 05-10-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 05-10-2023 at 10:30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 05-10-2023
MD. M.CHISTI.,
Advocate
KAKINADA

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT KAKINADA EAST GODAVARI DISTRICT
A.A.C.F. No. 51/2022

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Amalapuram Branch, Rep. By it's Foreman,
...Disputant
And
Guttula Vijaya Santhi **& Others**
...Opponents

Notice to Opponents 1,3,4,5
1. Guttula Vijaya Santhi, W/o. Rama Ramalingeswara Rao, Hindu, aged 37 Years, Business, Managing Partner, S.K.F.C Hotel, Amalapuram, R/o D.No.5-4-60/2, Surya Nagar, Amalapuram, E.G.Dist.
(Opponent-1)
3. Kurasa Vara Prasad, S/o Balaji, Hindu, aged 32 Years, Business, Sri Balaji Vegetables, Amalapuram, R/o D.No.1-77, Sattemma Temple Street, Nallamalli, Janupalli, Amalapuram, E.G.Dist.
(Opponent-3)
4. Guttula Venkata Rama Naga Vani, W/o. Dorayya, Hindu, aged 61 Years, House wife, R/o D.No.5-4-60/2, Surya Nagar, Amalapuram, E.G.Dist.
(Opponent-4)
5. Guttula Rama Ramalingeswara Rao, S/o.Dorayya, Hindu, aged 42 Years, Business, S.K.F.C Hotel, Amalapuram, R/o D.No.5-4-60/2, Surya Nagar, Amalapuram, E.G.Dist.
(Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 05-10-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Kakinada, Court Compound, Kakinada on 05-10-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 05-10-2023
MD. M.CHISTI.,
Advocate
KAKINADA